# మలేషియా ప్రధాన మంత్రి భారత్ పర్యటన (మార్చ్ 30-ఏప్రిల్ 4, 2017)

మార్చ్ 30, 2017

మలేషియా ప్రధాన మంత్రి, హిస్ ఎక్సెలెన్సీ దాతో శ్రీ మహమ్మద్ నజీబ్ తున్ అబ్దుల్ రజాక్, తమ సతీమణి దాతిన్ శ్రీ రోస్మహ్ మన్సూర్ తో కలిసి మార్చ్ 30-ఏప్రిల్ 4, 2017 లలో భారత్ కు రానున్నారు. ఇది ప్రధాన మంత్రి గా భారత్ కు వారి మూడవ పర్యటన, వారి గత పర్యటన 2012 లో జరిగినది. వారి పర్యటన నవంబర్ 2015 లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది మలేషియా కు చేసిన అత్యంత విజయవంతమైన పర్యటన తరువాత జరుగుతున్నది.

ప్రధాన మంత్రి నజీబ్ తున్ రజాక్ తో పాటు వస్తున్న ఉన్నత స్థాయి డెలిగేషన్ లో పలువురు కాబినెట్ మంత్రులు మరియు ఉన్నతాధికారులు వున్నారు. ఆయన తో పాటు వస్తున్న ఒక పెద్ద వాణిజ్య డెలిగేషన్ లో మలేషియా లోని అతిపెద్ద కంపెనీలు మరియు వాణిజ్యవేత్తలు వున్నారు. ప్రధాన మంత్రి న్యూ ఢిల్లీ యే కాక చెన్నై మరియు జైపూర్ కూడా సందర్శిస్తారు.

ఈ పర్యటన లో పలు ద్వైపాక్షిక మరియు వాణిజ్య అంగీకారాలు సంతకాలయ్యే అవకాశం వుంది.

న్యూ ఢిల్లీ
మార్చ్ 30, 2017